# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు

సంపుటి : 01 | సంచిక : 312 | వరంగల్ | బుధవారం, 23 సెప్టెంబర్ 2026 | పేజీలు : 02



WANTED విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745


# భక్తిశ్రద్ధలతో మహా గణపతి హోమం

- అభివృద్ధి పథంలో పాలకుర్తి అగ్రగామిలో నిలవాలి
- టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి



**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా పాలకుర్తి శాసనసభ్యులు మామిడాల యశస్విని రెడ్డి టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో జనగాం జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో మహా గణపతి హోమం నిర్వహించారు. వేద పండితులు డీవీఆర్ శర్మ, దేవగిరి సంతోష్ శర్మ, దేవగిరి శ్యామ్ శర్మ మంత్రోచ్చారణల మధ్య నిర్వహించిన ఈ హోమంలో టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి , రాజరామ్మోహన్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి మహా గణపతి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలు సుఖశాంతులతో ఉండాలని, పాలకుర్తి నియోజకవర్గం అభివృద్ధి పథంలో మరింత ముందుకు సాగాలని స్వామివారిని ప్రార్థించారు.

హోమం అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అన్నవితరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి భక్తులకు, నాయకులకు, కార్యకర్తలకు అన్నప్రసాదాన్ని వడ్డించి ఆప్యాయంగా సేవలందించారు. భక్తులతో కలిసి ప్రసాదాన్ని పంచుకుంటూ అందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ పుణ్య కార్యక్రమంలో పాలకుర్తి నియోజకవర్గానికి చెందిన ప్రజాప్రతినిధులు, నియోజకవర్గ సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు, గణేష్ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మహా గణపతి స్వామివారి ఆశీర్వాదాలు పొందారు. ఆధ్యాత్మిక వాతావరణంలో జరిగిన ఈ కార్యక్రమం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది.















## వంట మాస్టర్ రాజు కుమారుడికి అన్నప్రసన్న చేసిన ఝాన్సీ రెడ్డి

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి తమ వద్ద వంట చేస్తున్న రాజు కుమారుడికి సంప్రదాయబద్ధంగా అన్నప్రసన్న కార్యక్రమం నిర్వహించారు.



## జై బోలో గణేష్ మహరాజ్‌కీ..











పాలకుర్తి వాణి

2

epaper.palakurthivani.com

మన పల్లె.. మన ముచ్చట్లు | బుధవారం, 23 సెప్టెంబర్ 2026

# జీడికల్ బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై సమీక్ష

**ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

**పాలకుర్తి వాణి, స్టేషన్‌ఘన్‌పూర్ :** రానున్న కార్తీక మాసంలో అత్యంత వైభవంగా జరిగే జీడికల్ రాముల వారి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేసేందుకు సంబంధిత శాఖ అధికారులతో స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి సమీక్ష నిర్వహించారు. లింగాల ఘనపూర్ మండల పరిధిలోని జీడికల్ గ్రామంలోని కార్తీక మాసంలో శ్రీ సీతా రామచంద్ర స్వామి వారిని దర్శించుకొనే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా స్వామి వారి బ్రహ్మోత్సవాలపై వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులతో సమీక్షా సమావేశం నిర్వహించా రు.బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుపుకోవాలని అందుకు ఇప్పటి నుండే తగిన కార్యాచరణ మొదలు పెట్టాలని వివిధ శాఖల అధికారులను కోరారు,అందుకు ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందిస్తానని చెప్పారు ఈసందర్భంగా కడియం శ్రీహరి



బ్రహ్మోత్సవాల ఏర్పాట్లకు అధికారులకు తగిన సలహాలు,సూచనలు ఇచ్చారు,ఈకార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు,వివిధశాఖల అధికారులతో పాటు,విద్యుత్ శాఖ నుండి ఎన్పిడిసీఎల్ జనగాం జిల్లా ఎస్ఈ చెరుకు సంపత్ రెడ్డి,జనగాం డిఈ ఎం.లక్ష్మీనారాయణ రెడ్డి,దేవరుప్పుల ఏడిఈ అనిల్,లింగాలఘనపూర్ ఏఈ శంకరయ్య, లైన్ఇన్స్పెక్టర్ ఎడ్ల శ్రీనివాస్,అసిస్టెంట్ లైన్మెన్ శివ,రవితేజ,అన్మ్యాండ్ వర్కర్ శ్రీనివాస్,గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



## 27న హనుమకొండలో సామాజిక న్యాయ సభ

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** వేల సంవత్సరాలుగా రెడ్డి వెలమల కబంధ హస్తాలలో నలిగిపోతున్న రాజ్యాధికారాన్ని లాక్కోవడమే బీసీ, ఎస్సీ, ఎస్టీల లక్ష్యం అని బీసీ మేధావుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి కూరపాటి రమేష్ అన్నారు. మంగళవారం ఆయన స్థానిక బహుజన నాయకులతో కలిసి చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద మేమెంతమందిమో మాకు అంత వాటా సామాజిక న్యాయ సభా కరపత్రాన్ని డాక్టర్ చామ మల్లయ్య, డాక్టర్ రాపోలు సత్యనారాయణలతో కలిసి ఆవిష్కరించారు. ఈనెల 27న హనుమకొండలో డి కన్వెన్షన్ హాలులో నిర్వహించనున్న బీసీ ఎస్సీ ఎస్టీ జాయింట్ యాక్షన్ కమిటీ బీసీల సామాజిక న్యాయ సాధన కు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ రాష్ట్ర కార్యదర్శి పులి గణేష్ గౌడ్, జి. సాంబయ్య, గూడూరు లెనిన్, ల్యాబ్ వెంకన్న. నంద్యాల ఉమాకర్. కొనకటి కళింగరాజు. జీడి సమ్మయ్య. కొత్తకొండ వాసు తదితరులు పాల్గొన్నారు.



## దాస్యంపై పోలీసుల దాడి సరైనది కాదు

**మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు**

**పాలకుర్తి వాణి, వరంగల్ :** వరంగల్ ఏంజీఏం ఆసుపత్రిలో పెచ్చులు ఉడి బేడ్లు లేక రోగులు ఇబ్బందులు పడుతున్నారని వారికి సరైన వసతులు కల్పించాలని ఆసుపత్రి సందర్శనకు వెళ్తున్న మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ మీద పోలీసుల దాడికి పూర్తిగా ప్రభుత్వమే బాధ్యత వహించాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు.ప్రతిపక్షాల గొంతు నొక్కడమే రేవంత్ పని అయ్యిందని తెలిపారు. ఆస్పత్రిలో పెచ్చులు ఉడి గాయపడిన రోగులను పరామర్శించడానికి వెళ్తున్న వినయ్ భాస్కర్ ను అడ్డుకొని పోలీసులు పిడి గుద్దులు గుద్దడం దాడి చేయడం ముమ్మాటికి పిరికి పంద చర్య అని అన్నారు.దాడి చేసిన పోలీసుల మీద చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యకర్తలు ధైర్యంగా ఉండాలని అన్నారు. పోలీసులు దౌర్జన్యం చాలా చేస్తున్నారని మొన్న అసెంబ్లీ వద్ద మహిళా ఎమ్మెల్యేలలా మీద, అలాగే కేటీఆర్, హరీష్ రావు, నా మీద కూడా చేస్తున్నారని పేర్కొన్నారు.ప్రజల పక్షాన నిలబడే నాయకుల పట్ల ప్రభుత్వం వ్యవహరిస్తున్న తిరు చాలా బాధాకరం. వినయ్ భాస్కర్ తొందరగా కోలుకోవాలని తెలిపారు.



## ఊడ్గుల సత్య నారాయణ గౌడ్‌కు నివాళులు

**పాలకుర్తి వాణి, నర్సంపేట :** నర్సంపేట డివిజన్ లోని చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి గ్రామానికి చెందిన సినిమా దర్శకుడు ఊడుగుల వేణు గౌడ్ పెద్దన్న,వరంగల్ జిల్లా గోపా మాజీ జిల్లా ప్రధాన కార్య దర్శి ఊడుగులసత్యనారాయణ గౌడ్ ఇటీవల అకాల మరణం పొందారు. ఎఐసీసీ నేషనల్ కో ఆర్డినేటర్ టిఎల్ఎఫ్ చైర్మన్ ప్రొ. కత్తి వెంకట్ స్వామి గౌడ్ సత్య నారాయణ గౌడ్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం సత్య నారాయణ గౌడ్ కుటుంబ సభ్యులను మంగళవారం పరామర్శించారు.ఈ కార్యక్రమంలో గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్‌గౌడ్, ఓబీసీ జిల్లా నాయకులు బండారి జనార్ధన్ గౌడ్,తాళ్లపెల్లి రామస్వామి గౌడ్, ఊడ్గుల చాణక్య గౌడ్, గౌతమ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సిఐ ని కలిసిన బీఆర్ఎస్ నాయకులు

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** పాలకుర్తి సీఐ సర్కిల్ ఇన్స్పెక్టర్ పదవి బాధ్యతలు స్వీకరించిన భరత్ సుమన్ ను తెలంగాణ రక్షణ సేన పార్టీ మండల అధ్యక్షుడు మూల ప్రభాకర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి పూర్ణం యాకయ్య మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. శాలువాతో సత్కరించారు.





## కమిటీ సభ్యులకు సీఐ సూచనలు

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** పాలకుర్తి మండల కేంద్రంలో గుడివాడ విఘ్నేశ్వర కమిటి సభ్యుల ఆహ్వానం మేరకు సీఐ భరత్ సుమన్ ఆలయ మండపాన్ని సందర్శించి, నిర్వాహకులకు తగు సూచనలు సలహాలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.



## ఎక్సైజ్ సిఐ, ఎస్ఐ ని కలిసిన కల్లుగీత కార్మికులు

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** జనగామ జిల్లా పాలకుర్తి ఎక్సైజ్ సీఐ బాలాజీ నాయక్ ని, ఎస్ ఐ జి గోపాల్ ని మర్యాదపూర్వకంగా తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం నాయకులు కలిశారు. అనంతరం శాలువాతో వారిని సత్కరించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బాల్నే వెంకట మల్లయ్య, జిల్లా కమిటీ సభ్యులు నామాల యాదగిరి, మండల అధ్యక్షులు కమ్మగాని పరశురాములు, కార్యదర్శి తాళ్లపల్లి మదర్, టి సి ఎస్ అధ్యక్షులు గడ్డం రాజు, గిరగాని నరసయ్య, చిర్ర ఎల్లయ్య,తదితరులు ఉన్నారు.



## చిరంజీవులు ని కలిసిన బీసీ ఇంటలెక్చువల్ ఫోరం జనగామ జిల్లా నేతలు

**పాలకుర్తి వాణి, హైదరాబాద్ :** బీసీ ఇంటలెక్చువల్ ఫోరం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు చిరంజీవి ని మంగళవారం హైదరాబాదులోని ఆయన నివాసంలో జనగామ జిల్లా నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి జిల్లాలో నిర్వహించే బీసీ కుల గణన, రాజ్యాధికార హక్కుల కోసం అక్టోబర్ 11న జనగామ జిల్లాలో నిర్వహించే సభకు హాజరుకావాలని జిల్లా నాయకులు ఆహ్వానించారు. దీనికి సానుకూలంగా స్పందించి ఆయన తప్పకుండా హాజరవుతానని హామీలు ఇచ్చారు. చిరంజీవులు ని కలిసిన కలిసిన వారిలో బీసీ ఇంటలెక్చువల్ ఫోరం జనగామ జిల్లా అధ్యక్షులు అనిల్ కుమార్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మారగోని సిద్దయ్య గౌడ్, సోషల్ మీడియా ఇన్చార్జ్ ఆకుల శ్రీకాంత్ పటేల్, చిల్పూరు సోషల్ మీడియా ఇన్చార్జ్ పులిగిల్ల అనిల్ కుమార్ యాదవ్ తదితరులు ఉన్నారు.

Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341